క్లుప్తంగా

సాయుధ పోరాట యోధులకు నివాళులు



నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి : సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన సమర యోధులకు సామాజిక తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నివాళులర్పించారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మల్లయ్య, ఓపీడీఆర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీదేవి, సుభద్రాదేవి, కందుకూరి సోమయ్య, పత్తేపురం యాదగిరి, రామ్మూర్తి, రెహమాన్ అలీ, శ్రీను, మల్లయ్య యాదవ్, కడెం లింగయ్య, మల్లయ్య, చంద్రనారాయణ, తాటికొండ సీతయ్య, పేరాల యాదగిరి, రాంప్రభు, ఎల్లంల యాదగిరి పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు సరిచూసుకోవాలి

అర్వపల్లి : ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు సరిచూసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓటరు జాబితా లేదా ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌లో తమ పేర్లను చూసుకోవాలన్నారు. సెల్ నంబర్లను ఓటుకు అనుసంధానం చేసుకోవాలని కోరారు.

ముత్తి లింగయ్యకు నివాళి

తుంగతుర్తి : తెలంగాణ సాయుధ పోరాటంలో ముత్తి లింగయ్య సేవలు మరువలేనివని తెలంగాణ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు, తుంగతుర్తి మాజీ జెడ్పీటీసీ మూరగుండ్ల లక్ష్మయ్య అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని అన్నారంలో సీపీఐ ఆధ్వర్యంలో ముత్తి లింగయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాజారామ్, సీపీఐ నాయకులు కోట రామస్వామి, పాల్వాయి పున్నయ్య, ఆంధ్రయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తరహిత పట్టణం మనందరి బాధ్యత



క్లీనింగ్ క్యాంపెయిన్‌లో పాల్గొన్న విద్యార్థులు

సూర్యాపేట : చెత్త రహిత పట్టణంగా సూర్యాపేటను తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ అన్నారు. ఆదివారం ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0, స్వచ్ఛతహై సేవా కార్యక్రమంలో భాగంగా పీజీఎఫ్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు సద్దల చెరువు, సాయిబాబా గుడి ప్రాంతంలో క్లీనింగ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, స్వచ్ఛత బ్రాండ్ అంబాసిడర్ పెద్దిరెడ్డి గణేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సీహెచ్ శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బూర సతీష్, జవాన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలి



తిరుమలగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, అధికారులు

తిరుమలగిరి : మున్సిపల్ పరిధిలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలని తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కోరారు. స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, కౌన్సిలర్లు కుదురుపాక శ్రీలత, సంకెపల్లి జ్యోతి, గిలకత్తుల ప్రియలతా రాము గౌడ్, బ్రాండ్ అంబాసిడర్ రెహమాన్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు

పెన్‌పహాడ్ : భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను మండల బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడారు. నరేంద్రమోదీ భారత ప్రధానిగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని అన్నారు. ప్రపంచంలోనే మెరుగైన దేశంగా తీర్చిదిద్దుతున్న మోదీ సేవలు భవిష్యత్‌లో ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తూముల సాయి, రంగినేని విజయ్‌కుమార్, రాపర్తి వెంకన్నగౌడ్, వినోద్, ప్రభాకర్, చామకూరి వెంకటేష్, నాగరాజు, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

కేసీఆర్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

● మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



సూర్యాపేట : మాట్లాడుతున్న మంత్రి జగదీష్ రెడ్డి



భానుపురి : పూజలు చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



చివ్వెంల : మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ నిర్మల



ఆత్మకూర్ (ఎస్) : మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మల్లయ్యయాదవ్

సూర్యాపేట : సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని, 75 ఏళ్ల కాంగ్రెస్, బీజేపీ పాలనలో రాష్ట్రానికి, దేశానికి ఒరిగిందేమీ లేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో పెన్‌పహాడ్, ఆత్మకూరు మండలాలకు చెందిన బీఆర్ఎస్ బూత్ ఇన్‌చార్జ్‌లకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలది అధికార యావ అయితే బీఆర్ఎస్‌ది అభివృద్ధి తోవ అన్నారు. బీఆర్ఎస్ సిద్ధాంతం అభివృద్ధి మాత్రమే అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల తీరుగా రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జాగ్రత్తగా ఉండకపోతే భవిష్యత్తు చీకటే అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, విద్యావేత్త ఒంటెద్దు నరసింహారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, ఎంపీపీలు నెమ్మాది భిక్షం, మార్ల స్వర్ణలత చంద్రారెడ్డి, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, తూడి నరసింహారావు, ప్రధాన కార్యదర్శులు వెన్న సీతారాంరెడ్డి, బత్తుల ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్లు నాతాల జానకి రాంరెడ్డి, కొణతం సత్యనారాయణరెడ్డి, రైతు సమన్వయ సమితి నేతలు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకల్లో మంత్రి..

భానుపురి : వచ్చేఏడాది విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవాన్ని జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న విశ్వకర్మ భవనంలో జరుపుకుందామని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని విశ్వకర్మ వీధిలో పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ త్వరలోనే విశ్వకర్మ భవనాన్ని పూర్తి చేసేందుకు సహాయ సహకారం అందిస్తానని తెలిపారు. సాయంత్రం స్వామివారి శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణాచారి, ఉపాధ్యక్షుడు తంగేళ్ల నర్సింహాచారి, వెంకటాచారి, నాగేంద్ర చారి, రమేష్, సంతోష్, ప్రధాన కార్యదర్శి గుంటోజు కిరణ్, వలవోజు మురళి, గోపి, సహాయ కార్యదర్శులు కాంచనపెల్లి నరేష్, కంచర్ల నాగచారి, బాణాల రాము, పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు ఆకారపు పరిపూర్ణాచారి, ప్రధాన కార్యదర్శి నర్సింహాచారి, శంకరాచారి, దామోదరాచారి పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ప్రదానం

చివ్వెంల : స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ -2023 జిల్లా స్థాయి ప్రథమ బహుమతికి మండల పరిధిలోని జి.తిరుమలగిరి గ్రామ పంచాయతీ ఎంపికైంది. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ కంచర్ల నిర్మల గోవిందరెడ్డి అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావ్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, సీఈఓ సురేష్, డీఆర్‌డీఓ పీడీ కిరణ్ కుమార్, డీపీఓ యాదయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డు -2023కి మండల పరిధిలోని పాతర్లపహాడ్ సర్పంచ్ కేశబోయిన మల్లయ్యయాదవ్ ఎంపికయ్యారు. అతడు ఆదివారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



దురాజ్‌పల్లి : విత్తన గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మంత్రి సతీమణి సునీత

దురాజ్‌పల్లి : ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత ఆదివారం కలెక్టరేట్‌లో విత్తన మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె శాఖ ఉద్యోగులకు విగ్రహాలను అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కర్పూర హర్షవర్ధన్, తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మోటివేషనల్ స్పీకర్ శాంతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. పాల్వాయి క్లింటన్, ప్రశాంత్, అజయ్, పవన్, చంటి, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

నాగారం : గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకోవాలని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చిప్పలపల్లి అరుణ్‌కుమార్,

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

తిరుమలగిరి : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుమలగిరిలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మండడి పద్మారెడ్డి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం భక్తులు మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌బాబు, ఐతె శ్రీనివాస్, రామచంద్రు గౌడ్, కాలియా పాల్గొన్నారు.



నాగారం : ఉత్సవ కమిటీ సభ్యులకు మట్టి విగ్రహాన్ని అందిస్తున్న రామచంద్రారెడ్డి



తిరుమలగిరిలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్ష

చివ్వెంల : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపడుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష ఆదివారం ఏడవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో ఎర్ర వీరస్వామి మాదిగ, చెరుకుపల్లి సతీష్, బొడ్డు విజయ్ కుమార్, సిరపంగి నాగరాజు, రవి, పృథ్వీరాజ్, దుర్గ ప్రసాద్, మహేందర్, సైదులు, అశోక్, నాగయ్య, వంశీ, రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

తుంగతుర్తి : ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ కొండగడ్పుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తరుణ్, భానుప్రకాశ్, నందకుమార్, హర్షిత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

నూతనకల్ : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. బీజేపీ ఇచ్చిన హామీని నేటికీ నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరశురాములు, నకిరేకంటి మధుసూదన్, కందుకూరి నగేష్, నకిరేకంటి వీరబాబు, మధు, రాజేష్, యాకయ్య, మూరగుండ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతా దినోత్సవం



తిరుమలగిరి మార్కెట్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్



తుంగతుర్తిలో జెండా ఆవిష్కరిస్తున్న తాటికొండ సీతయ్య, తదితరులు

తిరుమలగిరి : తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ జాతీయ జెండాను ఎగుర వేశారు. మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, సూపర్‌వైజర్ అల్తాఫ్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, సామ ఆంజనేయులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఎంతోమంది పోరాట యోధుల త్యాగాల ఫలితంగానే జాతీయ సమైక్యతా దినోత్సవం జరుపుకుంటున్నామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు, కటకం వెంకటేశ్వర్లు, జలందర్, దుర్గయ్య, శ్రీనివాస్, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మద్దిరాల : మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ రాంపాక మంజుల భర్త రాంపాక సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ ఆదివారం సైదులు చిత్రపటానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కిషోర్ పంపించిన రూ.25 వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. గౌడిచర్ల సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, మధుసూదన్, నర్సయ్య, శివారెడ్డి పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో విద్రోహదినం



దురాజ్‌పల్లి : మాట్లాడుతున్న డేవిడ్‌కుమార్

దురాజ్‌పల్లి : సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం సెప్టెంబర్17ను విద్రోహ దినంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండరి డేవిడ్ కుమార్ మాట్లాడారు. నెహ్రూ సైన్యాలు సెప్టెంబర్ 13న తెలంగాణకు వచ్చి 17న నిజాం రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నారని తెలిపారు. కానీ 1951 వరకు నెహ్రూ సైన్యాలు తెలంగాణలోని కమ్యూనిస్టులను ఊచకోత కోశారని తెలిపారు. అందుకే సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంటా నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, పెద్దింటి అశోక్ రెడ్డి, దుర్గయ్య, బొడ్డు ముత్తయ్య, దండి ప్రవీణ్, మండడి శ్రీధర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువకు బీఎన్‌రెడ్డి పేరు పెట్టాలి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నాగారం : శ్రీరాంసాగర్ కాలువకు మాజీ ఎంపీ, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి పేరు పెట్టాలని బీఎన్‌రెడ్డి స్మారక కమిటీ అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల పరిధిలోని ప్రగతినగర్ ఎస్సారెస్పీ కాలువ వద్ద బీఎన్ స్మారక కమిటీ ఆధ్వర్యంలో భీంరెడ్డి నర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రగతినగర్‌లోని ఎస్సారెస్పీ కాలువవద్ద బీఎన్‌రెడ్డి స్మృతివనం, గ్రంథాలయం ఏర్పాటు చేసి, బీఎన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎన్ స్మారక కమిటీ సభ్యులు తాటికొండ సీతయ్య, ఈదురు వీర పాపయ్య, యాదగిరి, శ్రీనివాస్, పత్తేపురం యాదగిరి, పోరెల్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీల మైత్రి వేడుకలు

నాగారం : పణిగిరి సీఎస్ఐ చర్చిలో ఆదివారం స్త్రీల మైత్రి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘ కాపరి రత్నాకర్ మాట్లాడారు. స్త్రీలలో స్నేహ భావాన్ని పెంపొందించడానికి మైత్రి సదస్సులు ఎంతో దోహదపడుతాయన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముదిగొండ కళమ్మ, కర్నే ధనమ్మ, గోరంట్ల జయమ్మ, సంగిశెట్టి ఉపేంద్ర, పెరమళ్ల నీలమ్మ, యాదమ్మ, గీత, వసంత, మంజుల, శ్వేత, సారమ్మ, కృప, కల్పన, సైదమ్మ, ఉమ, ముదిగొండ లాజర్, కర్నే మాణిక్యం, నీరుడు జోసెఫ్, యాకోబు భాస్కర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు



తిరుమలగిరి : వేడుకల్లో పాల్గొన్న నాయకులు



అర్వపల్లిలో..



నాగారం : వర్ధమానుకోటలో..



పెన్‌పహాడ్ : ధర్మాపురంలో..

తిరుమలగిరి : తిరుమలగిరిలో విశ్వ కర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వ కర్మ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ కర్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంతాచారి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, మల్లిఖార్జునాచారి, మధు, సత్యనారాయణ, ఈశ్వరాచారి, నాగార్జునాచారి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకురాలు కాసోజు శంకరమ్మ, సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, కడారి నరేష్, విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులు బి.నాగేంద్రచారి, రాగి అనిల్, మోహనాచారి, శ్రీనివాసచారి, వెంకన్న, డి.నర్సింహాచారి, బి.రామ్మూర్తి, శ్రవణ్, లక్ష్మణ్, వేణు, గిరి తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలను మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆది వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పతాకం ఆవిష్కరించారు. తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బొల్లోజు బ్రహ్మాచారి, దేవాలయ కమిటీ సభ్యులు మేడోజు ఆంజనేయులు, బాణాల పోతులూరాచారి, బొల్లు వీరయ్య, ఆకుల వెంకటయ్య, బాణాల సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, మేడోజు నరసింహాచారి, బాణాల నారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ధర్మాపురం గ్రామంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేసి పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మలు జిల్లోజు సోమేశ్వర చారి, చేరాల భాస్కరాచారి, కాగితాల శ్రీనివాసచారి, వంశీ, రామకృష్ణ, వినీల్, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర అమృత ఉత్సవాలు



తుంగతుర్తిలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేట : సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని నైజాం విముక్త స్వాతంత్య్ర అమృతోత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం పలుచోట్ల జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్‌నగర్‌లోని దుర్గామాత సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్ మాట్లాడారు. లక్షలాదిమంది దేశభక్తుల బలిదానాలతోపాటు, నాటి భారత హోం మంత్రి సర్దార్ పటేల్ చేపట్టిన సైనిక చర్యతో అప్పటి నిజాం రాజు భారత ప్రభుత్వానికి లొంగిపోయి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగవెల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పర్వతం శ్రీధర్ కుమార్, శ్రీపాద ఉపేందర్, ఉల్లెందుల సుదర్శన్, పోతుగంటి రామారావు పాల్గొన్నారు.

తుంగతుర్తి : నైజాం విముక్త స్వాతంత్య్ర అమృత ఉత్సవాల్లో భాగంగా అమృత ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అమృత ఉత్సవాల కమిటీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, కాసం మల్లయ్య, పులిపంపుల సైదులు, వెంకన్న, సోమన్న, గోపాల్‌రావు, మాధవరావు, మహేష్, సంతోష్, రమేష్, లింగయ్య, సోమయ్య, శాంతయ్య, దేవదానం, సోమన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవం



తిరుమలగిరి : జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



మద్దిరాలలో..

తిరుమలగిరి : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖండ కార్యవహ అశోక్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మూల వెంకట్‌రెడ్డి, సంతోష్, సోమయ్య, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ముత్తినేని కొండయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతో మంది పోరాట యోధుల త్యాగ ఫలమే ఈ విమోచన దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డాణం యతిరాజారావు, ముత్తినేని రమేష్, పెదూరి తులసీదాసు, శిలివేరు లింగయ్య, కొత్తపెల్లి శేఖర్, వల్లపు లింగయ్య, బండారు సత్యనారాయణ, జక్కి కోటేష్, పాశం పాపయ్య పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నాగారం : కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే కల్లుగీత కార్మికుల మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు కోరారు. ఆదివారం మండల పరిధిలోని నాగారంబంగ్లాలో మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. గీతకార్మికులు తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదాల బారినపడి మృతిచెందుతున్నారని, ప్రమాదాల నివారణకు ప్రభుత్వం గీతకార్మికులకు రక్షణ మోకులు ఇవ్వాలని కోరారు. ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బాలగాని రేణుక, మండల అధ్యక్షుడు బాలగాని మురళి, ప్రధాన కార్యదర్శి బుర్ర ఎల్లాగౌడ్, నర్సింగ లింగయ్య, బండి ఉప్పలయ్య, పొదల శ్రీను, బంగారపు పిచ్చయ్య, మొగుళ్ల మహేష్, రమేష్, పరశురాములు, ఉపేందర్, నాగరాజు, లక్ష్మీనారాయణ, బాలగాని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ సభకు తరలిన నాయకులు



సభకు వెళ్తున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి వర్గీయులు



పటేల్ రమేష్‌రెడ్డి వర్గీయులు..

భానుపురి : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు సూర్యాపేట నియోజకవర్గం నుంచి ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో వేర్వేరుగా కార్యకర్తలు ఆర్టీసీ బస్సులు, డీసీఎంలతో పాటు ప్రైవేటు వాహనాల్లో సుమారుగా 20వేల వరకు తరలివెళ్లారు.

తిరుమలగిరి : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు తిరుమలగిరి నుంచి ఆ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, జమ్మిలాల్, ఎండీ.హఫీజ్, సోమనర్సయ్య, ప్రేమ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు ఆదివారం మండల పరిధిలోని గ్రామాల నుంచి భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో నాగం సుధాకర్‌రెడ్డి, కృష్ణవేణిఇస్మాయిల్, మహేశ్వరం చంద్రకళ, సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్ రెడ్డి, అంజయ్య, కట్ట మల్లారెడ్డి, బత్తుల నాగమల్లు, జటంగి గణేష్, ఉప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓర్వలేకనే జానయ్యపై అక్రమ కేసులు



మాట్లాడుతున్న ఓయూ జేఏసీ చైర్మన్ శేషు

సూర్యాపేట రూరల్ : జనంలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అక్రమ కేసులు పెట్టి అక్కసు వెళ్లగక్కుతున్నారని ఓయూ జేఏసీ చైర్మన్ నోముల శేషు ఆరోపించారు. ఆదివారం గాంధీనగర్‌లోని వట్టె జానయ్యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో ఈ ప్రాంతంలో ఎవరికీ తెలియని మంత్రి.. అదృష్టం కలిసొచ్చి గెలిచారన్నారు. తర్వాత 2018 ఎన్నికల్లో రూరల్ మండలంలో వట్టె జానయ్యయాదవ్‌ను చూసే మంత్రికి ఓట్లు వేశారని తెలిపారు. 9ఏళ్లుగా కనిపించని అవినీతి, అక్రమాలు.. బీసీ నాయకుడు ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆలోచన చేయగానే గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో రెడ్ల ఆధిపత్యం కోసం మంత్రి ప్రయత్నాలు చేస్తున్నారని, ఓట్లు మావి.. సీట్లు రెడ్లకా అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తప్పకుండా మంత్రి జగదీష్‌రెడ్డితో పాటు జిల్లాలోని అన్ని సీట్లలో బీఆర్ఎస్ పార్టీని ఓడిస్తామన్నారు. సమావేశంలో ఓయూ జేఏసీ కన్వీనర్ బొల్లేపల్లి స్వామిగౌడ్, అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, వివిధ సంఘాల నాయకులు బి.వెంకటేష్‌గౌడ్, ఉదయ్, పురం వెంకటేష్, వలిగొండ నరసింహ, రాముయాదవ్, నరేష్, అఖిల్, నాగరాజు, వికాస్, గిరి, సోమేష్ పాల్గొన్నారు.